

# వైద్య నారాయణం

NARAYANA MEDICAL INSTITUTIONS

ఆరోగ్య సమాచార స్రవంతి | చీఫ్ పేట్రన్ డా॥ పి. నారాయణ | సంపుటి : 02 | సంచిక : 09 | ఏప్రిల్ - 2015 | ఎడిటర్ : ఫయాజ్ | వెల అమూల్యం

## డా॥ "కలికి" హైమవతికి ప్రపంచస్థాయి గుర్తింపు

- డీమ్డ్ యూనివర్సిటీ సౌకర్యాలన్నీ నారాయణలో
- విద్య, వైద్య సేవల్లో, పరిశోధనల్లో ప్రత్యేక స్థానం
- ఎన్టీఆర్ ఆరోగ్య వైద్య విశ్వవిద్యాలయ ఉపకులపతి డాక్టరు రవిరాజ్
- 108 సెం॥మీ ఎత్తు కలిగిన మరగుజ్జు మహిళకి విజయవంతంగా చేసిన నేపథ్యం

అసాధ్యమైన మరుగుజ్జు మహిళకు ప్రసవాన్ని చేయడమే కాకుండా తల్లీబిడ్డలను సురక్షితంగా కాపాడిన డాక్టరు హైమవతి. వైద్యులకు ఆదర్శమని ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయ ఉప కులపతి డాక్టరు రవిరాజ్ కొనియాడారు. అంతర్జాతీయ గుర్తింపు పొందిన నారాయణ ఆస్పత్రి ప్రముఖ గర్భ కోశ వ్యాధి నిపుణులు డాక్టరు కలికి హైమవతికి జరిగిన సన్మాన సభకు ముఖ్య అతిథిగా ఆయన జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ఇలా మాట్లాడారు. అరుదైన ఘనతను సాధించిన హైమవతి విషయం లిమ్కాబుక్ ఆఫ్ రికార్డ్‌లో నమోదైంది. త్వరలో గిన్నిస్‌బుక్‌లోకి ఎక్కనుంది. నారాయణ వైద్య కళాశాలలో అన్ని రకాల సదుపాయాలు ఉన్నాయి. మౌలిక వసతులతో పాటు మంచి అధ్యాపక బృందముంది. అందువల్ల డీమ్డ్ యూనివర్సిటీ హోదా రానుంది. వైద్య విద్యార్థులు దీన్ని చక్కగా వినియోగించుకోవాలి. కోర్సు పూర్తయిన తర్వాత గ్రామీణ ప్రజలకు సేవలందించాలి. నారాయణ వైద్య కళాశాల ప్రైవేటు కళాశాలలకు దీటుగా ఎదుగుతోంది.. తొలి పది ర్యాంకుల్లో నారాయణ విద్యార్థులుంటున్నారు. వైద్య విద్యకు ఎంతో అవసరమైన పరిశోధనా రంగంలో ఇక్కడి అధ్యాపకులు చూపుతున్న శ్రద్ధ అభినందనీయం. దీనివల్ల ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయానికి కూడా మంచి గుర్తింపు వచ్చింది. పరీక్ష ఫలితాల్లో విద్యార్థులు డిస్టింగుషన్లు,




డా॥ హైమవతిని ఘనంగా సన్మానిస్తున్న డా॥ ఎన్.టి.ఆర్.ఆరోగ్య విశ్వవిద్యాలయ ఉపకులపతి డా॥రవిరాజ్ తదితరులు

ఫస్ట్ క్లాసులు అధికంగా సాధిస్తోంది. యూనివర్సిటీలోనే ప్రథమ స్థానాన్ని అలంకరిస్తోంది. అలాగే ఇక్కడి జంతు ప్రయోగ శాల అందరికీ ఆదర్శం. ఇటీవల ప్రారంభించిన ముందస్తు పరిశోధనా కేంద్రంలో సైతం ఉత్తమ ఫలితాలు సాధిస్తోంది. దీనికి [illegible] కూడా మంచి చేయూతను ఇస్తోంది. పరిశోధనల కోసం ఈ ఏడాది యూనివర్సిటీ నుంచి మూడు కోట్ల రూపాయలు మంజూరు చేశారు. ఇక్కడి విద్యార్థులు జిల్లాలోని పలు రుగ్మతలపై పరిశోధనలు చేయాలి. వైద్యులు, వైద్య విద్యార్థులు పరిశోధనలపై దృష్టి సారిస్తే భావి తరాలకు ఉపయోగం. ఈ దిశగా నారాయణ వైద్య కళాశాల ఇప్పటికే ముందుకు సాగుతోంది. ప్రత్యేకతనూ సాధించింది. ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయంలో పరిశోధనల కోసం 6వేల పుస్తకాలు, 2వేల జర్నళ్లు, 2500 మాడ్యూళ్లు అందుబాటులో ఉన్నాయి. దీన్ని అందరూ చక్కగా వినియోగించుకోవాలి. నారాయణ మెడికల్ డైరక్టర్ డాక్టరు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ డాక్టరు హైమవతి మరుగుజ్జు మహిళకు అసాధ్యమైన ప్రసవాన్ని ఛాలెంజ్‌గా తీసుకుని మంచి ఫలితాన్ని సాధించారని కొనియాడారు. అందుకే లిమ్కా బుక్‌లో ఈ ఘనత నమోదైందని అన్నారు. ఇది జిల్లాకే కాకుండా తెలుగు రాష్ట్రాలకు దక్కిన గౌరవమన్నారు. సహజంగానే హైమవతి రోగుల పట్ల ప్రేమ , దయ, జాలితో వ్యవహరిస్తారని, అందుకే ఈ ఫలితం దక్కిందన్నారు. నారాయణలో ఇలాంటి వైద్యులు, అధ్యాపకులతో పాటు మరెన్నో సౌకర్యాలున్నాయని, దాన్ని ఎంత చక్కగా వినియోగించుకోగలిగితే సమాజానికి అంత లాభం చేకూరుతుందన్నారు. పరిశోధనా రంగంలో నారాయణ కళాశాల ప్రత్యేక కృషి చేస్తోందని అన్నారు. ఇప్పటికే తీర ప్రాంతంలో రక్తపోటు, చక్కెర వ్యాధులపై పరిశోధనలు చేశామన్నారు. ఎన్నో అద్భుత సౌకర్యాలున్న నారాయణ వైద్య కళాశాల మరెన్నో ప్రత్యేకతలకు నిలయం కావాలని ఆకాంక్షించారు. నారాయణ వైద్య కళాశాల అతి తక్కువ కాలంలో అత్యున్నత స్థానాన్ని సాధించిందని ఎస్వీ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీధర్ కొనియాడారు.

( మిగతా 2వ పేజీలో...)

### నారాయణ ఆస్పత్రి ఇన్‌ఛార్జి మెడికల్ సూపరింటెండెంట్‌గా డా॥ శ్రీరామ్ సతీష్



వివరాలు 5వ పేజీలో....

ప్రపంచ వైద్య చరిత్రలో నారాయణ ఆస్పత్రి బావుటా 2లో

శస్త్ర విజయాలు 3లో

పొడిచర్మం జాగ్రత్తలు 4లో

మోకాళ్ల నొప్పికి ప్రకృతి వైద్యం 5లో

వైద్యాచార్య డా॥ సూర్యప్రకాష్ 6లో

# డా॥ "కలికి" హైమవతికి ప్రపంచస్థాయి గుర్తింపు



డా॥ ఎన్‌టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం ఉపకులపతి డా॥ రవిరాజ్ ప్రసంగం

(మొదటి పేజీ తరువాయి) పరిశోధనా రంగంలో ఎన్నో ప్రైవేటు సంస్థలు చేయూత నందిస్తున్నాయి. వాటిని సద్వినియోగం చేసుకోవాల ని పిలుపునిచ్చారు. పరిశోధనలు జరిగి నప్పుడే ఎన్నో వ్యాధులకు పరిష్కారం దొరుకుతుందన్నారు. ఈ కార్యక్రమ సన్మాన గ్రహీత డాక్టరు కలికి హైమవతి ఈ విధం గా మాట్లాడారు. గర్భవతిగా గిరిజన మహిళ కామాక్షి తన దగ్గరకు వచ్చినప్పుడు ఆమెకు కాన్పు సాధ్యం కాదన్న విషయం తెలుసు. గర్భసంచి చిన్నదిగా ఉంటుంది. అందుకే గర్భం దాల్చడం కష్టం. దాల్చినా అది ఫలప్రదమవ్వడం మరింత కష్టం. అయితే పట్టుదల పెరిగింది. ఎందుకు సాధ్యం చేయకూడదని అనిపించింది. ప్రత్యేక శ్రద్ధ వహించాను. వైద్య రంగంలో ఉ న్న అన్ని సౌకర్యాలను ఉపయో గించుకున్నాను. శ్రద్ధతో పాటు పెరిగిన పట్టుదల ఫలించి కామాక్షి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. తల్లీబిడ్డ ఇద్దరూ క్షేమంగా బయటపడ్డారు. అందులో అందరి సహాయ సహకారాలు లభించాయి. దీనికి లిమ్కాబుక్ రికార్డుతో సహా ఎన్నో ప్రశంసలు లభించాయి. ప్రముఖు ల ప్రశంసలతో పాటు ప్రపంచ స్థాయి గుర్తింపు లభించింది. ఇది ఎంతో ఆనందాన్ని, సంతృప్తిని ఇచ్చింది. ఈ సందర్భంగా ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయం ఉప కులపతి డాక్టరు రవిరాజ్, ఎస్వీ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీధర్, నారాయణ వైద్య కళాశాల మెడికల్ డైరక్టర్ డాక్టర్ సుబ్రహ్మణ్యం తదితర ప్రముఖుల సమక్షంలో డాక్టరు హైమవతికి ఘన సన్మానం జరిగింది.

**వైద్య పరిశోధనలో ప్రతిభ కనబరచిన అధ్యాపకులు, విద్యార్థు లకు ప్రశంసా పత్రాలు :** వివిధ విభాగాల్లో ప్రతిభ చూపిన అధ్యాప కులుటి. మాధవరావు, అమిత్ అగ ర్వాల్, ఎన్. శివకుమార్, రాధిక, శ్రీధర్‌కుమార్ రెడ్డి, అలేఖ్య, కృష్ణవే ణిలకు ప్రశంసా పత్రాలు, పతకా లు అందజేశారు. విద్యార్థులు అపూర్వ, సృజన్‌బాబు, ప్రవల్లికా దేవి, దివ్యసాయి, స్నేహారెడ్డి, ఎన్. పవిత్ర, హిమదేవి, వేదధృతి, ఎస్. శ్రీవిద్యలకు కూడా పతకాలు, ప్రశంసాపత్రాలు అంద జేసి సత్క రించారు. పై కార్యక్ర మాలలో డైరె క్టర్ డా॥సుబ్రహ్మణ్యం మెడికల్ సూపరింటెం డెంట్ నరసింహారెడ్డి, సీఈవో డాక్టరు విజయ మోహ న్‌రెడ్డి, ఏజీఎం సిహెచ్ భాస్కర్ రెడ్డి, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టరు నాయుడు, వైస్ ప్రిన్సిపల్ డాక్ట గోపాల్, డాక్టరు శ్రీరామ్ డాక్టరు రామ్మోహన్, డాక్టరు నర్సింగు కళాశాల డీన్ ఇందిర, ఫార్మసీ కళాశాల ( డాక్టరు తిరుపతి, వైస్ ప్రి జితేంద్ర, అడ్మినిస్ట్రేటర్ సు తదితరులు పాల్గొన్నారు.




ప్రార్థనాగీతంతో సన్మాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న వైద్య ప్రముఖులు

## మరుగుజ్జు మహిళ ప్రసవంతో

# ప్రపంచ వైద్య చరిత్రలో నారాయణ ఆస్పత్రి బావుటా

అందరూ సాధ్యం కాదని భావించే విషయాలను కొందరు సవాలుగా స్వీకరిస్తారు. అసాధ్యా లను సుసాధ్యం చేసి చూపిస్తారు. ప్రపంచాన్ని ముక్కున వేలెట్టు కునేలా చేస్తారు. అటువంటిదే నారాయణ ఆస్పత్రిలోని మరు గుజ్జు మహిళ ప్రసవం. ఎవరికీ సాధ్యం కాదని భావించే ఈ కేసును డాక్టరు కలికి హైమవతి సవాలుగా స్వీకరించారు. ఎంతో ఓర్పుతో నేర్పుతో తనదైన శైలిలో కృషిచేసి ఒక అరుదైన మహిళకు మాతృత్వాన్ని బహుమ తిగా ప్రసాదించారు. ఇది కేవలం నెల్లూరు జిల్లానే కాదు యావత్ ప్రపంచం ప్రశంసించింది. అదేమి టో తెల్సుకుందాం రండి.

వైద్యచరిత్రలో అరుదైన ఘనతను నెల్లూరులోని నారా యణ ఆసుపత్రి సాధించింది. నెల్లూరు నగరంలోని భక్తవత్సల నగర్ ప్రాంతానికి చెందిన పి.కామాక్షి గిరిజన మహిళ. ఈమె ఎత్తు(108. సెం.మీ) 3.5 అడుగులు. మరుగుజ్జు అయిన ఈ మహిళ పెళ్లయిన తర్వాత గర్భం దాల్చి పండంటి శిశువుకు జన్మనిచ్చి రికార్డు సృష్టించింది. ఈ మహిళ గర్భం దాల్చిన రెండో నెల నుంచి నారాయణ ఆసుపత్రిలోని కాన్పులు , గర్భకోశవ్యాధుల విభాగంలోని ప్రొఫెసర్ డా॥ కలికి హైమావతిని సంప్రదించింది. పి. కామాక్షి తన భర్త శ్రీనివాసులను తీసుకొని క్రమం తప్పకుండా డాక్టరును సంప్రదించి కాన్పు అయ్యే వరకు డాక్టరు పర్య వేక్షణలో వైద్యచికిత్సను తీసు కుంది. వైద్య పరంగా చెప్పాలం టే ఇలాంటి మరగుజ్జు రూపం కల్గిన మనుషుల తల పెద్దదిగాను, పొట్టి చేతులు, వంగిపోయిన దొడ్డకాళ్లతో ఉ న్నవీరు గర్భం దాల్చలేరని, వివాహ జీవితానికి పనికిరారని చాలా మంది అభిప్రాయం. ఈ దంపతుల విషయంలో మన అపోహ తప్పని కామాక్షి తన బిడ్డ ప్రసవం ద్వారా రుజువు చేసింది. వైద్యచరిత్ర పుటల్లోకి ఎక్కి గిన్నిస్ రికార్డు కూడా సాధించింది. ఇలాంటి మరగుజ్జుల్లో 40వేల మందిలో ఒకరు మాత్రమే గర్భం దాల్చగలరు. ఇలాంటి విషయా లను జన్యువరమైన విషయాలుగా పరిగణించాలని, 9 నెలల పాటు ప్రత్యేక శ్రద్ధతో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆమెకు వైద్య చికిత్సను అందించడం ద్వారా అసాధ్యం సుసాధ్యమైందని డా॥ కలికి హైమావతి తెలిపారు. మరగుజ్జులు కూడా మాతృ మూర్తులు కాలగలరని ఈ కాన్పు ద్వారా నిరూపించి నారా యణ ఆసుపత్రి కీర్తిని ప్రపంచ వ్యాప్తంగా చాటిన డా॥ కలికి హైమావతిని ఆసుపత్రి సీఈవో డా॥ సి. విజయ మోహన్ రెడ్డి, నారాయణ వైద్య విద్యాసంస్థల డైరెక్టర్ డా॥ జి. సుబ్రహ్మణ్యం లు అభినందించారు.




తన భర్త, పాపతో కామాక్షి

# విరిగిన నడుమును సరిచేసి నడిచేలా చేశారు



తన కాళ్ళు పనిచేస్తున్న వైనాన్ని చూపుతున్న సదానందం



ఆపరేషన్ అనంతరం తీసిన ఎక్స్‌రే



డా॥ శివప్రసాద్
ఆర్థోపెడీషియన్



డా॥ రాం ప్రసాద్
ఆర్థోపెడీషియన్



డా॥ హరికృష్ణారెడ్డి
ఆర్థోపెడీషియన్



డా॥ రూప్‌కుమార్
జనరల్‌సర్జన్

చిట్టిపెద్ది సదానందానిది (43) నెల్లూరు జిల్లా గూడూరు పరిసరాల్లోని చెన్నూరు. వృత్తిరీత్యా సైకిల్ మెకానిక్ పనిమీద మోటార్ బైక్ పై వెళ్తుండగా చిల్లకూరు దగ్గర ప్రమాదానికి గురిఅయినాడు. ప్రమాదంలో అతని నడుం పూర్తిగా విరిగింది. హుటాహుటిన దగ్గరలోని ఆసుపత్రికి తరలించగా వారు నారాయణ ఆసుపత్రికి తీసుకెళ్లమని సలహా ఇచ్చారు. దీంతో నారాయణ ఆసుపత్రిలోని ఆర్థోపెడిక్స్ విభాగానికి వెళ్లారు. ఆసుపత్రి ఆర్థోవిభాగంలోని డా॥ శివప్రసాద్, డా॥ రామ్ ప్రసాద్, డా॥ హరికృష్ణారెడ్డి, డా॥ గణేష్ కుమార్‌రెడ్డి మరియు జనరల్ సర్జరీ విభాగం డా॥ రూప్‌కుమార్‌లు అతనిని ఆరోగ్యసేవా పథకం కింద చేర్చుకుని అవసరమైన ఎక్స్‌రే తదితర పరీక్షలు నిర్వహించారు. వెంటనే ఆపరేషన్ నిర్వహించారు. ఆపరేషన్ విజయవంతంగా జరిగింది. అనంతరం డిశ్చార్జి అయ్యేముందు సదానందం మాట్లాడుతూ ఇక జీవితంలో నడవ లేనేమో ననుకున్నాను. జీవనోపాధి ఎలా అనుకున్న తనకు నారాయణ ఆసుపత్రిలోని డాక్టర్లు జీవితాన్ని ప్రసాదించి తిరిగి నడిచేలా చేశారు. వారికి జీవితాంతం రుణపడి ఉంటా. వృత్తిరీత్యా సైకిల్ మెకానిక్ అయిన తనకి ఎటువంటి ఖర్చు లేకుండా ఎన్.టి.ఆర్ ఆరోగ్య సేవా పథకంకింద భోజనంతో సహా అన్నీ ఉచితంగా అందించి ఎంతో జాగ్రత్త గా చూసుకున్న నర్సింగ్ సిబ్బందికి, డాక్టర్ల బృందానికి, ఆసుపత్రి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపాడు. ఆసుపత్రి సీఈఓ డా॥ విజయ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఎంత క్లిష్టమైన ఆపరేషన్ అయిన విజయవంతంగా నిర్వహించడం నైపుణ్యం వలననే సాధ్యమవుతుందని, అటువంటి నైపుణ్యం కలిగిన డాక్టర్లకు నారాయణ అసుపత్రిలో కొదవలేదని తెలిపారు. ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించిన డాక్టర్లను అభినందించారు.

**శస్త్ర విజయాలు**




ఆపరేషన్ తర్వాత

# క్లిష్టమైన ప్లాస్టిక్ సర్జరీతో ముఖానికి యధారూపం



ఆపరేషన్‌కు ముందు





ఆపరేషన్ సమయంలో



డా॥ అమర్‌రఘునారాయణ్
ప్లాస్టిక్ సర్జన్

నాగమణి (30) ది నెల్లూరు జిల్లా సూళ్ళూరుపేట. ఈమెకు ప్రమాదవశాత్తు కుడివైపు చెంపభాగం, కన్ను, కుడివైపు దవడ భాగం పూర్తిగా కాలిపోయింది. కనురెప్పలు మూతపడకుండా, నోరు, దవడ అతుక్కుపోయాయి. నోరు తెరవలేని పరిస్థితి. కను రెప్పలను మూయడం, తెరవడం చేయనందున కంటిలోని నల్లని భాగానికి అల్సర్ వచ్చి పుండుగా మారింది. ఈ పరిస్థితిలో ఆమె నెల్లూరు నగరంలోని వివిధ కంటి వైద్యులను సంప్రదించి విసిగి చివరకు నారాయణ ఆసుపత్రిలోని ప్లాస్టిక్ సర్జన్ డా॥ అమర్ రఘునారాయణ్‌ను సంప్రదించింది. డా॥ అమర్ రఘునారాయణ్ అవసరమైన అన్ని పరీక్షలు నిర్వహించి ఆమెకు కాస్మటిక్ సర్జరీ నిర్వహించాలని నిర్ణయించారు. ఈ ఆపరేషన్‌ను ఎన్.టి.ఆర్ ఆరోగ్యసేవా పథకంలో కాకుండా నిర్వహించాలంటే చాలా పెద్ద మొత్తంలో ఖర్చు అవుతుంది. కానీ ఆమెకు అంత పెద్ద మొత్తం చెల్లించి ఆపరేషన్ చేయించుకునే ఆర్థిక స్తోమత లేకపోవడం వలన ఎన్.టి.ఆర్ ఆరోగ్యసేవా పథకంలో పూర్తిగా ఉచితంగా నిర్వహించారు. అత్యంత క్లిష్టమైన ఈ శస్త్రచికిత్స (Ectropions of Both Upper & Lower eyelids) బిగుసుకుపోయిన దవడ పెదవుల మరియు కుడివైపు నోరును Commissuroplasty ద్వారా తెరిచి కాలిపోయిన భాగాన్ని అంతా [illegible] Skin Grafting ద్వారా ఆ భాగానికి కాస్మటిక్ సర్జరీ చేశారు. ఈ మొత్తం ప్రక్రియను ఒకే దశలో చేశారు. ఆమెకు కంటి చూపుతో పాటు కుడివైపు చెంప , సగం ముఖ భాగాన్ని పూర్తిగా నయం చేసి మునుపటి రూపాన్నిచ్చి డిశ్చార్జి చేశారు. ఇటువంటి క్లిష్టమైన శస్త్ర చికిత్సను ఎంతో నైపుణ్యం కలిగిన నారాయణ ఆసుపత్రిలోని ప్లాస్టిక్ సర్జన్ డా॥ అమర్ రఘునారాయణ్. ఎంతో విజయవంతంగా నిర్వహించారు. డిశ్చార్జి అయ్యేముందు పేషంటు నాగమణి మాట్లాడుతూ ఎన్నో చోట్ల తిరిగి విసిగిపోయిన తనకు శస్త్రచికిత్స ద్వారా నయం చేసి తన బాధను పోగొట్టినందుకు డా॥ అమర్ రఘునారాయణ్‌కు అలాగే ఆర్థికస్థోమత లేని తనకు ఎన్.టి.ఆర్. ఆరోగ్యసేవా పథకం ద్వారా ఎటువంటి ఖర్చు లేకుండా ఆర్థిక భారాన్ని తగ్గించినందుకు నారాయణ ఆసుపత్రి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపింది. వెయ్యికి పైగా గ్రహణ మొర్రి సర్జరీలను విజయవంతంగా చేసి క్లిష్టతరమైన కాస్మటిక్ సర్జరీలను విజయవంతంగా నిర్వహిస్తున్న డా॥ అమర్ రఘునారాయణ్‌ను ఆసుపత్రి సీఈఓ డా॥ విజయమోహన్ రెడ్డి అభినందించారు.



ఆపరేషన్ తర్వాత

## వైద్య ఆచార్య



| | | |
|---|---|---|
| పేరు | : | డా॥ వి. సూర్యప్రకాష్ |
| స్వస్థలం | : | కర్నూలు |
| ఎంబీబీఎస్ | : | కర్నూల్ మెడికల్ కాలేజి, కర్నూలు (1988) |
| యం.ఎస్ | : | పోస్ట్‌గ్రాడ్యుయేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ & రీసెర్చ్ (పిజిఐ) చండీఘర్ (1998) |
| ఎఫ్ఆర్‌సియస్ | : | రాయల్ కాలేజ్ ఆఫ్ సర్జన్స్ ఆఫ్ ఎడిన్‌బర్గ్ (2000) |
| ఎం.సి. హెచ్ | : | నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, హైదరాబాద్ (2002) |
| డి.ఎన్.బి | : | నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్, న్యూఢిల్లీ |
| ప్రత్యేకతలు | : | యూరాలజిస్ట్, అడ్వాన్స్‌డ్ ల్యాప్రొస్కోపిక్ సర్జన్ & ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్ |
| అనుభవం | : | అసిస్టెంట్ ప్రొఫెసర్ గా నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, హైదరాబాద్ 2004 - 2007.<br>అసోసియేట్ ప్రొఫెసర్‌గా నారాయణ మెడికల్ కాలేజి, నెల్లూరు లో 2007-2009,<br>ప్రొఫెసర్‌గా నారాయణ మెడికల్ కాలేజి, నెల్లూరులో 2009-2015. |
| ప్రస్తుతం | : | నారాయణ మెడికల్ కాలేజి ఆసుపత్రి, నెల్లూరు లో యూరాలజి ప్రొఫెసర్ &హెచ్‌వోడి |
| సమర్పణ | : | పలు జాతీయ ,అంతర్జాతీయ సదస్సులలో 50కి పైగా పత్రాలు |
| ప్రాతినిధ్యం | : | పలు జాతీయ అంతర్జాతీయ సమావేశాల్లో |
| ఎగ్జామినర్ గా | : | డా॥ ఎన్.టి.ఆర్ యూనివర్సిటీ, విజయవాడ. స్విమ్స్, తిరుపతి. |
| ఆసక్తి | : | యూరో ఆంకాలజి (మూత్ర అవయవ క్యాన్సర్ చికిత్స), రీకన్‌స్ట్రక్టివ్ యూరాలజి, ఎండో యూరాలజి. |
| సభ్యత్వం | : | జీవిత కాల సభ్యులు యూరలాజికల్ సొసైటి ఆఫ్ ఇండియ(USI), ఇంటర్నేషనల్ మెంబర్ ఆఫ్ అమెరికన్ యూరలాజికల్ అసోసియేషన్ (AUA) మెంబర్ ఆఫ్ ఇంటర్నేషనల్ కాంటినెన్స్ సొసైటి, లైఫ్ మెంబర్ ఆఫ్ సౌత్‌జోన్ యురలాజికల్ సొసైటి, లైఫ్ మెంబర్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ జెనిటోయూరినరి సర్జన్స్ (APSOGUS), లైఫ్ మెంబర్ ఆఫ్ హైదరాబాద్ యూరాలజికల్ సొసైటి (HUS), పాస్ట్ కౌన్సిల్ మెంబర్ ఆఫ్ APSOGUS, |

## కొత్తబలగం



| | | |
|---|---|---|
| డా॥ వి. వరుణ్ తేజ | : | ఆర్థోపెడిక్స్ విభాగం |
| ఎం.బి.బి.యస్ | : | పిన్నమనేని సిద్ధార్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, ఏలూరు, (2011) |
| ఎం.యస్ | : | శ్రీ రామచంద్ర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, చెన్నై, (2014) |



| | | |
|---|---|---|
| డా॥ ఎస్. ప్రదీప్ కుమార్ | : | చిన్నపిల్లల వ్యాధుల విభాగం |
| ఎం.బి.బి.యస్ | : | జిప్‌మెర్: పాండిచ్చేరి,(2006) |
| డి.సి.హెచ్ | : | మద్రాస్ మెడికల్ కాలేజి, చెన్నై, (2012) |



| | | |
|---|---|---|
| డా॥ ఆర్. లావణ్య | : | కాన్పులు ,గర్భకోశవ్యాధుల విభాగం |
| ఎం.బి.బి.యస్ | : | కర్నూల్ మెడికల్ కాలేజి, కర్నూల్ (2008) |
| ఎం.యస్ | : | శ్రీవెంకటేశ్వర మెడికల్ కాలేజి, తిరుపతి, (2013) |



| | | |
|---|---|---|
| డా॥ పి. అనిల్ కుమార్ రెడ్డి | : | చిన్నపిల్లల వ్యాధుల విభాగం |
| ఎం.బి.బి.యస్ | : | కర్నూల్ మెడికల్ కాలేజి, కర్నూల్, (2008) |
| ఎం.డి | : | వినాయక మిషన్ కృపానంద వారియార్ మెడికల్ కాలేజి, సేలం, (2014) |



| | | |
|---|---|---|
| డా॥ పి. రమ్య దీప్తి | : | కంటి వ్యాధుల విభాగం |
| ఎం.బి.బి.యస్ | : | శ్రీవెంకటేశ్వర మెడికల్ కాలేజి, తిరుపతి, (2006) |
| ఎం.యస్ | : | ఆంధ్ర మెడికల్ కాలేజి, విశాఖపట్నం, (2011) |



| | | |
|---|---|---|
| డా॥ సి. కుమార్ అమృత్ | : | కంటి వ్యాధుల విభాగం |
| ఎం.బి.బి.యస్ | : | శ్రీవెంకటేశ్వర మెడికల్ కాలేజి, తిరుపతి, (2005) |
| ఎం.యస్ | : | ఆంధ్ర మెడికల్ కాలేజి, విశాఖపట్నం, (2012) |

## నారాయణ వైద్యశాలలోని విభాగాలు



నారాయణ వైద్యశాలలో ఏ వ్యాధికైనా చికిత్స చేసేందుకు ఒక విభాగం ఉంది. ఇక్కడ నిపుణులైన వైద్యులు ఉన్నారు. ఆయా విభాగాల వివరాలివి.

పడకలు : 1,280 ప్రత్యేక విభాగాలు : 22

ఇంటెన్సివ్ కేర్ పడకలు : 200 ఆపరేషన్ థియేటర్లు : 23

బ్లడ్ బ్యాంకు, 24 గంటల ఎమర్జెన్సీ,

ఐసీయూ ఆన్ వీల్స్ అంబులెన్స్, స్పెషల్, డీలక్స్ రూములు

దేశంలోనే ప్రఖ్యాతి గాంచిన క్యాష్‌లెస్ ఇన్సూరెన్స్ సదుపాయాలు

### స్పెషాలిటీలు

1) సాధారణ వ్యాధులు 2) శస్త్ర చికిత్సలు 3) కీళ్లు, ఎముకల చికిత్స 4) అత్యవసర చికిత్స 5) కాన్పులు మరియు గర్భకోశ వ్యాధులు 6) చిన్నపిల్లల వ్యాధులు 7) కంటి వ్యాధులు 8) శ్వాసకోశ వ్యాధులు 9) చెవి, ముక్కు, గొంతు వ్యాధులు 10) చర్మ వ్యాధులు 11) మానసిక వ్యాధులు 12) దంత వ్యాధులు

### సంప్రదించవలసిన అధికారులు

డాక్టర్ జి.సుబ్రహ్మణ్యం, (డైరెక్టర్),

డాక్టర్ ఎస్. విజయ్‌కుమార్ (కో-ఆర్డినేటర్),

డాక్టర్ విజయమోహన్‌రెడ్డి చెన్నారెడ్డి (చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్)

డాక్టర్ శ్రీరామ్ సతీష్ (ఇన్-ఛార్జి మెడికట్ సూపరింటెండెంట్)

డాక్టర్ కె.ఎస్.వి.కె. సుబ్బారావు. (హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్),

డాక్టర్ డి. రామ్మోహన్. (అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్),

డాక్టర్ ఎస్. సతీష్ (అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్),

పి.హెచ్. భాస్కర్‌రెడ్డి (ఎ.జి.ఎం).

### సూపర్ స్పెషాలిటీలు

1) గుండె సంబంధిత వ్యాధులు 2) గుండె శస్త్రచికిత్సలు 3) మెదడు నరాల చికిత్సలు 4) మెదడు, వెన్నుముక శస్త్రచికిత్సలు 5) కిడ్నీ వ్యాధులు, 6) మూత్రనాళాలు, మూత్రకోశ శస్త్రచికిత్స 7) ఎండో క్రైనాలజి 8) ఉదరకోశ వ్యాధులు 9) ఉదరకోశ శస్త్రచికిత్సలు 10) ప్లాస్టిక్ సర్జరి